

37 37 × 6

ఆశ్రమప్రచురణ నెం 1

ఆటకోట్ల తిరుగుబాటు,

గ్రంథకర్త,

బి. సూర్యనారాయణమూర్తి, బి. ఏ.

1735/17850 337/1933 223 Pno S1No16

ఎవ్వరైనను మనలను మీ
రెవరని ప్రశ్నించుతురేని! నేమందుము మే
మవివేకుల మందుము ఇవా.
యువనికె బానిసలమందు మా? ..."

సమదర్శి.

మొదటి కూర్పు 1000 ప్రతులు.

శ్రీ రాధాకృష్ణ ప్రింటింగువర్క్సు, ...

1933

OFFICE OF THE ... 14 JAN 1933 MADRAS

ప్రకాశకులు
శ్రీ హరిజనాశ్రమము
పొన్నమండ, తూర్పుగోదావరిజిల్లా.

వెల రు 0—8—0

అల యమెరికదేశ। వాస్తవ్యులతిబీ్రితి
స్వాతంత్ర్యసమరంబు సలుపుటకును
అలరష్యదేశపు। "జ్హారును" దెగటార్చి
ప్రజలురాజ్యంబును। బడయుటకును
గీ॥ పెక్కులేటికి? యిట్టులు। లెక్కలేని
విప్లవంబులు సమరముల్। విస్తరిల్లి
రక్తపాతము గల్లుకా। రణమశాంతి
గాన దానినడంపగా। గడగుడింక.
ఉ॥ తిట్టిన కొట్టినన్ మఱల। తిట్టకకొట్టక యిన్నినాళ్లుమీ
రెట్టులజెప్పనట్టుల చ। రించితి మెంతయు భక్తితోడ నిం
కట్టులజేయబోకుడది। కష్టము! జాగ్రితబూనకున్న చో
దిట్టినకొట్టినన్ మఱల। దిట్టగకొట్టగ సిద్ధమేసుడి!
గీ॥ అన్నివిధముల వెనుకకు। బడియనేక
బాములకుజిక్కి సతతంబు। పరితపించు
మమ్ము- శ్రేయంబులకుమూల మైనమమ్ము
చేరదీయుడి! మేళుల। చేయరండి.
చం॥ ఒకటిరెండొరూపికల।మున్నతికృత్రిమప్రేమనూదుపూ
ర్వకులకొసంగియక్కటిక।మించుకయేనియుజూపకన్ యమా
యకులగువారిసర్వమును। యాత్రత గైకొని తింటకింతమీ
రకట! యొసంగనెంచకిటు। రమ్యవచో నిపుణత్వమేటికిన్?

ప్రబోధము.

సీ॥ కడుపారభుజియింప। గాసన్న మేలేక
యెన్నాళ్లునుసమిట్టు। లేడ్వవలయు

తలదాచుకొనుటకు। తావొకింతయులేక
యెన్నాళ్లుమనమిట్టు। లేడ్వవలయు?
ఒడలినిండుగగప్ప। కొనగబట్టలులేక
యెన్నాళ్లుమనమిట్టు। లేడ్వవలయు?
మనకష్టములుజెప్ప। కొనస్వంతిత్రలేక
యెన్నాళ్లుమనమిట్టు। లేడ్వవలయు?
గీ॥ జాతిమతములులేక సీ। చాతినీచ
మృగములట్టుల నైనను। జగతిబ్రతుక
వలనుగలుగక చచ్చిన। వారిరీతి
యెన్నినాళ్లులు మనమిట్టు। లేడ్వవలయు?
సీ॥ ఎండవానలనక। నెల్లవేళలయందు
చెమటూడ్చి పనులను। జేయుచున్న
సస్యాభివృద్ధికై। సర్వసమర్పణ
జేసినేలనుబాగు। జేయుచున్న
కామందుమేలును। గాంక్షించిసద్భక్తి
చిత్తములోసేవ। జేయుచున్న
పరులమేలేమన। పరమావధియటంచు
చింతించియట్టుల। జేయుచున్న
ఆ॥ వె॥ తినగచాలినంత। తిండి, కట్టగగుడ్డ
నుండ నేలలేక। యుండనేల?
మనదునీచస్థితికి। మనమెకారణమంచు
వగచినిద్రనుండి। త్వరగలెండు.
మ॥ మనవారే మునురాజ్యమేలిరట సా। మ్రాజ్యేశులన్ జేరితై
ర్యనికాయంబులకీర్తిగాంచిరట యా। ధ్యాత్మప్రబోధంబుచే

ఘనతేజంబున గ్రాలిరంటకట! సి। గ్గౌగాదెయూజాతికిం
జననంబందియ గౌరవంబుగనునా। జన్మాంతమిట్లుండగన్

ఉ॥ ఊడలమట్టినంటెదగు। నుత్తమజాతికి సంభవించియున్
నేడభిజాత్యగర్వమున। నెద్దియుగానగ లేనివారికిన్
చూడుడి! యెంతయున్ మనము। చూడగ చెప్పగనంటగాతగన్
కూడనివారమైతిమట। కూటికొ కోమనజీవనంబిలన్॥

చం॥ మనదురవస్థగాంచిదమ। మానసముల్ పరితాపమందగా
ననయముభూరిసేవల నొ। నర్పగనెంచెడియగ్రిజాతి సం
జనితకృపాంచితాత్ములను। చాటునదూరుచు వారికెగ్గునె
మ్మనమున నెంచువారలను। మానుడి సోదరులార జేరగన్॥

చం॥ ఉదరమునందు దైవకృప। నుద్భవమందిన దాదినెంతయున్
పదిలముగాసతంబుతన। ప్రాణప్రదంబుగగా। చుదల్లిదా
ముదుసలియైనబ్రోచుటకు। మూల్గెడుపుత్రులభాతి సర్వసం
పదలకుముఖ్యులై నమన। వారిస స్పృశ్యులజేసిరగ్రజుల్।

సీ॥ చెమటూడ్చిపనులెన్నొ। జేయుచున్ననుకటా!
తినుటకుమనకుభో। జనములేక
చెమటూడ్చిపనులెన్నొ। జేయుచున్ననుకటా!
నివసించమనకింత। నెలవులేక
చెమటూడ్చి పనులను। జేయుచున్ననుకటా!
ధరియింపమనకువ। స్త్రంబులేక
చెమటూడ్చిపనులెన్నొ। జేయుచున్ననుకటా!
పలుబాములను బాయు। వలనులేక

గీ॥ ఎండవానయుచలియంచు। నెంచకుండ
నెల్లపుడుపాటుపడుచున్న। నిట్టులష్ట

కష్టములజిక్కి పీన్గులై। కైవడిన్ మ
నమిట లుండెడి హేతువు। నరయుడయ్య.

చం॥ ఎవరభివృద్ధిగోరుచు ధ। రిత్రిప్రయత్న మొనర్చుచుందురో
పరివిమలబుద్ధిదేవుడును। వారికసాయము జేయునంచు స
త్య వివరులున్ సుధీమణులు। తద్దయునెప్పుడుజెప్పుచుంద్రుమీ
రువినగలేదే? విన్నకృపె। ఱుంగనివారల గొల్వనేటికిన్॥

చం॥ అవయవసంఘమున్ జెఱచు। జాడ్యముబోలినబానిసత్వమీ
యవనిననేకసంఘములు। వ్యక్తులబాధొనరించె గావునన్
వివిధప్రయత్నముల్ మనము। వేయొనరింపక నిట్టులున్నచో
నెవరెవరేదిజేసినను। నెయ్యదిజేయగ నున్ననున్న యే॥

సీ॥ దరిజేర్చిమమ్ములు। దయబ్రోవుడనుదీన
భావంబుమననుండి। బాయునట్టు
నిమ్నజాతిజుల మ। నెడితలంపులు మన
హృదయప్రదేశంబు। వదలునట్టు
సర్వంబునకునగ్రి। జన్ములేమనకు ది
క్కనెడి యోచనలను। గంటునట్టు
మననీచస్థితిజూచి। మనమునహ్యాయుజెంది
శ్రేయాతిశయము నా। సించునట్టు

గీ॥ భరతదేశోన్నతికి; సం। పదలకుగూడ
మనకులమెప్పు నాదనియెడి। నుర్మమెఱిగి
మనస్వతంత్రితకై ప్రాణ। మును త్యజింప
సిద్ధపడకున్న మనకెట్లు। జేరుముక్తి?

మ॥ ధరపైతమ్ముసపర్యలన్ దనుపగా। దాస్యార్థమైదేవు జే
ర్చరచెన్ మాలలనంచు చిత్తములలో। భావించి గర్వించుచు

ష్కరుణాంతఃకరణాంచితాఘములకున్। గాఠిన్యమేజూపి దు
ర్భరమైనట్టి స్వజాతినిందలను బా। పంబాడిగాదల్పరే?

మ॥ మనముత్తాతల తండ్రితండ్రులట కా। మాసక్తకావారి స్త్రీ
జనసంఘంబును బాధజేసిరట, త। త్సంగంబుచేనాడు।ధా
త్రినిజన్మించినవారెమాలలట, వీ। రింముట్ట దోషంబుగా
మనుశాస్త్రంబులుదెల్పునంట, నగరే। మాన్యుల్ సుధీసం
యుతుల్॥

సీ॥ ఇంటిగుమ్మములోన। పీటపైగూర్చున్న
యన్ననుకాలితో। దన్ను నాడు
దారితొలంగని। కారణంబునముద్దు
గొమరుని కజ్జితో। గొట్టునాడు
ఆలస్యముగనూడ్చు। నకునేగుదెంచిన
భార్యనుపొలములో। బాదునాడు
పసులకాపుననింత। యసమర్థతనుజూప
బిట్టుగా దమ్ముని। దిట్టునాడు

గీ॥ చేరువనెయుండి పైవారి। కూరిరకృత్య
ములనుగాంచుచుమనకున్న। బలమునెల్ల
న్యాయకార్యోపయోగమొ। నర్పమైతి
మదియకారణవిూనాటి। పతితగతికి.

చం॥ అడుగక యమ్మయేనియను। నన్నముపెట్టదటంచు నందురీ
పుడమినినట్టులేమనము। పూనికతోమన హక్కులన్నిటిన్
బడయగనిచ్ఛగల్గినత। మత్యనుపంబగుదీక్షబూనియే
యిడుములకుందలంకక ధ। రిత్రిజెలంగక ముక్తిగల్గునే?

సీ॥ కోరిల్పులైనై నను। గ్రుద్దిచంపగజాలు
సముధికదోర్బల। శాలురుండ
వలయుబోదమపెను। యులివిచేనెల్లర
వణకింపగాజాలు। వారలుండ
తమదివ్యఘనచరి। త్రంబుచేలోకపా
వనతబొనర్చెడి। వారలుండ
చిటికెలో నెల్లలు। జదుకగొట్టగజాలు
పశుబలాధిక్యత। బరిబలియుండ

గీ॥ అగ్రిజాతిసంభవులన। నారతంబు
మనదుసర్వస్వమునుగొని। మనముసహ్వ
జాతిజులమంచు చాటెడు। వీతదయుల
సేవలను దన్పజూచుట। సిగ్గు! సిగ్గు!

ఉ॥ అన్ని విధంబులన్ భరత। జాతికిపెట్టనికోట, భూరిసౌ
ఖ్యోన్నతి గూర్చుదోట, దయ। మోరుపుయన్ రతనాల
మూటయం
చెన్నగ బడ్డయాకులమొ। ఛీయిపుడెట్టి యవస్థనందెనో
కన్నినమేలుకాంచికుల। గౌరవమున్ పునరుద్ధరింపరే॥

చం॥ కనులనుగల్గియున్ మనదు। కిష్టపరంపరలన్ క్నపాదిలో
కనములజూతురొక్కొ? ఘన। కర్ణములుండియుజాలిగొల్పురో
దనవిననెంతురొక్కొ? నెద। ధర్మముచింతనచేతురొక్కొ? వీ
గనిమనమిట్లు నమ్ముచుచ। రించుననించుక లాభమున్నదే?

ఉ॥ ఇచ్చినపుచ్చుకొంటకు ప్ర। సిద్ధినిజెందిన వారినుండి విూ
పిచ్చియెగానియేమిగొన। వీలగుశక్తికొలంది భక్తిమై

నచ్చినరీతివారిచర। ణంబులసేవయగాని వారికిన్
నిచ్చలు మీదుబాగునిక। నెంచెడుయక్కటి కంబుగల్గునే?

చం॥ మనవలెమున్నొకప్పుడవ। మానపయోనిధిలోమునింగి ని
ర్ధనులగుటన్ ధనాంధతను। ధర్మవిచార విహీనచిత్తులౌ
జనులకుబానిసత్వమొగి। సల్పిమహాపదలందియున్ తుదన్
ఘనతయుగౌరవంబులను। గాంచినవారు గలారు వింటిరే?

గీ॥ „ప్లెబియ" నులటంచునొక నిరు। పేదజాతి
మున్నురోమను పురవరం। బునవసించు
„పెట్రిషి" యనుల నైగవారు। పెట్టుచుపెను
బాములకులోనయికరంబు। బరితపించె.

కం॥ „తెటిసు" లను జాతివార
క్కటికములేనట్టి జనని। కాయముచే ని
క్కటులెన్నియొబడి మున్న
క్కట! చటులవమానవహ్ని। కడుగుందిరిలన్

ఆ॥ వె॥ ఏసుక్రీస్తుదేవు। డేకులంబుననుద్భ
వించెనాకులంబు। వినుడుమున్ను
అమితగర్వితాత్ము। లైనట్టి „యైగుప్తు"
వారికురవడంబ। వనినొనర్చె

కం॥ హిందూదేశమునందును
కొందఱుముంకిట్టివిపుల। ఘోరావస్థం
బొందిరి పలుకష్టంబుల
నందిరికడు గుందిరకరు। ణాత్ములచేతన్॥

కం॥ కలవిట్టిజాతులెన్నియొ
కలకాలము స్వార్థపరుల। కారుణ్యవిహీ

నులచే చెలిమిచేత బెక్కుడు
మలబడియును తుదకుస్వేచ్ఛ బడసినవరయున్.

చం॥ కనుకస్వతంత్రతంబడయ। గానెదగోరితదర్థమై వడిన్
మునుకొనిసత్ప్రయత్నముల। మోదముతోననిశంబొనర్చుచో
మనకునువారిరీతిపర। మాభ్యుదదాయకమైన స్వేచ్ఛమే
దినినవలీలచేకురదె? దేవునియక్కటి కంబుగల్గుచో॥

సీ॥ కడుపారనన్నంబు గలిగినమాలల
గనియోర్వ లేనియ। గ్రజులతోడ
మైనిండుబట్ట సం। పాదించు మాలల
గనియోర్వలేని య। గ్రజులతోడ
చదువను వ్రాయను। చవిజూచు మాలల
గనియోర్వలేని య। గ్రజులతోడ
నుండుట కొకయిల్లు। యున్నట్టి మాలల
గనియోర్వలేని య। గ్రజులతోడ

గీ॥ శునకములకైన నీడురా। మనుచుదలచ్
కనికరమొకింతయునులేక। నవవ రతము
కష్టములబెట్టుచున్న య। గ్రజులతోడ
జెలిమిచేయగ గోరుట। చెనటితనము॥

తర॥ ధనమదాంధత కన్నుగానక। ధర్మచింతనచిత్తమం
దుననొనర్పక నాదినీదను। తుచ్ఛభావజలాంబుధీ
ఘనతరంగ కదంబముగ్నుల। కైతవాత్తి కృపాత్ములన్
ననిశమున్ గురుభక్తిసేవల। దన్పనెంచుటమానుడీ॥

ఉ॥ తెలియక దప్పుసేయునరు। డెల్పగవచ్చునుగాని సర్వమున్
దెలిసియె దప్పుసేయునరు। డెల్పనసాధ్యముగాదె? గానవీ

పలుకులి కేటికిన్ మనదు। బాధలనన్నిటి రూపుమాప వి
చ్చలవిడి సంచరింపగల। శక్తినొసంగును బాహుశక్తిమే॥

గీ॥ ఎద్దుగానాలునెలలు జీ। వించుకంటె
దలపనాఖోతుగా మూడు। నెలలు బ్రతుకు
టెంతయో మేలటంచు వ। చింతురార్య
లిది గ్రహించిన మనగతి। విదితమగును॥

సీ॥ ఓగిరంబున కుహ। యోగించు సర్వంబు
శ్రీమకోర్చి సమకూర్చు। సత్వయుతుల
సకుటుంబముగ నివా। సముజేయు సుందర
మందిరంబులగట్టు। మాన్యగుణుల
సర్వాపదలనుండి। సంరక్షణముజేసి
యఖిలజనులగాచు। యమలమతుల
వాలాయమును మనో। వాక్కాయ కర్మల
దేవునారాధించు। దీనజనుల

గీ॥ కటకటామ్ళగ ప్రాయులు। గానొనర్చి
సతముదమ మేలునేగోరి। సంచరించు
వారలను నగ్రజాతి సం। భవులనెపుడు
చేరిభజియించు చుండుట। సిగ్గు! సిగ్గు!

సీ॥ తనవారి పగదీర్చు। కొనగాదె భార్గవ
రాముడుగ్రుక్కించె। రాచకోటి
తనవారిపగదీర్చు కొనగాదెగాథేయు
డానూత్న స్వర్గమున్। దానొనర్చె
దననికారముబాపు। కొనగాదె యాధృవు
డఖిలేశు సద్భక్తి। నాత్మగొలిచె?

దనవారిపూజించు। కొనగాదె యాభగీ
రథుడుగంగను నీధ। రణికిదెచ్చె?

గీ॥ అట్టిధైర్యశౌర్యస్థైర్య। ప్రవరులగని
వన్నెకెక్కిన భారతాం। బాకుమారు
లమయునిట్టి హీనస్థితి। లాతిజనుల
చేతబొందుచు బ్రతుకుట। సిగ్గు! సిగు!

ఉ॥ దూరముగాతొలంగుమన। తోడనె గౌరవ సూచకంబుగా
దారి తొలంగు చుండెడిక। తంబున నెక్కువవారమంచు దా
మూరకదిట్టి కొట్టికడు। మోటుతనంబును జూపువారితో
కూరిమి ప్రీతితో నెరప। గోరుటచెట్టను గోరుకొంటయే.

ఉ॥ ఎక్కువ తక్కువంచు తెగ। నీల్గుచు నిక్కుచు దప్పదారిగ్రొక్కె
పెక్కినవారి రీతిబలె! వింతగుమాటల చేతలన్ బుధుల్
పక్కనసవ్వ సంతతము। వర్తిలువారలు మున్ననార్హులే?
అక్కటవీరికిన్ వరవు। డంబొనరించుచు నుండజూతురే?

మ న మె వ ర ము?

సీ॥ ఊరికిదూరాన। న్యూనతమగు స్థల
ములయందు గాపుర। ముంచుటొకటి
వాలాయమతిఘోర। హానంటుదోషంబు
నకుగురిమనల నొ। నర్చుటొకటి
భగవంతుగొల్వదే। వాలయంబున కేగ
దూరంబుగా బార। దోలుటొకటి
మనసర్వస్వముగొని। మానహీనులటంచు
దలచిబన్నంబును। సలుపుటొకటి

గీ॥ ఇట్టులూహింప లెక్కకు। మించినట్టి
కారణంబులు పెక్కులు। గానుపింప
మనమదెట్టుల హైందవ। మతమువార
మౌదుమో? దలపెరెయాది। మాంధ్రులార॥

చం॥ అరయసతీత్వమంచుచితి। కాహుతియౌటయునోరులేనియా
చిరుతలకుంవివాహములు। జేయుటయున్ విధవావివాహముల్
ధరనొనరింప కుంటుటయు। దైవముపేరిట వారనారులన్
విరివిగ బెంచుటల్ మనకు। నెప్పుడు లేవను టాత్మదల్పరే?

కం॥ పరులనవలీల వశ్యుల
ధరనొనరింప జాలుచతుర। తా సౌభాగ్య
స్ఫురణులగుట సురయంచును
నిరతముకలు ద్రావి; మనకు నేర్పిరిదానిన్॥

ఉ॥ జన్నముపేరిటన్ తురగ। భాగపశుప్రకరంబునమ్మెయిన్
మున్నువధించియయ్యది మ। నోగతసర్వమహాభిలాషలన్
గ్రన్ననసర్వసిద్ధిని నొనర్చుపదార్థమటంచుదిన్చు నీ
యన్నలు మాంసభోజన మ। హామనవారికి నేర్పినారహో॥

శా॥ ఏనాడార్యులు భారతావనికి వే। నేతెంచిరోతిండికై
యేనాడామనపూర్వులార్యులకు దా। భీతిల్లి వెన్నిచ్చిరో
యానాడాదిగ గష్టముల్ మనకు సం। ప్రాప్తించెనంచున్ చరి
త్రానీకంబువచింప వీరుమన వా। రౌటెట్లు యోచింపరే?

శా॥ స్వాతంత్ర్యప్రియులౌబ్రిటీషరులురా। జ్యాధీశులై యుండను
స్వాతంత్ర్యానిల సంవృతంబయిజగం। బాద్యంతమత్యంత సం
ప్రీతింజందగనుండనేల మనకున్। శ్రేయంబు సౌఖ్యంబు వే
స్వాతంత్ర్యంబును గల్గకుండునిక। రవ్వంతప్రయత్నించుచో॥

ఉ॥ ఆపదసంచయంబులు ని। రంతరమున్ మన తెన్ను నడ్డినన్
కోపపిశాచగ్రస్తులయి। క్రూరతనగ్రజు లేమిజేసినన్
భూపతిశాసనంబుల తి। ఫూనికతో భయపెట్టుచున్న స్వే
చ్ఛాపరమావధిన్ గనగ। శంకయుజంకును లేక రండికన్॥

చం॥ పడమటిజాతులన్నిటన। పారబలాధికయై స్వతంత్రతన్
బడయగదుష్టలోమను జ। పాలకకోటినడంచి మించియౌ
న్నడురవిగ్రుంకనట్టి భువ। నంబులకేలికయంచుగొప్ప పే
ర్వడసిన యాంగ్లజాతిమన। బాములబాపగ శక్తలేనిదే?

ఉ॥ విత్తమునైకమత్యము వి। వేకములేరికి గల్గువారలే
యుత్తములై మెలంగి సక। లోర్విని గుప్పిట పట్టిసౌఖ్య సం
పత్తులజూరగొందు రని। పల్కుదురార్యులుగాన వేగ మా
విత్తము నైకమత్యము వి। వేకములన్ గడియింపుడీ రలున్॥

కృతజ్ఞత

ఈచిన్ని పుస్తకము కృతికర్తగారు రెండుసంవత్సరముల క్రితమేమాకొసంగినప్పటికి ధనాభావముచే సకాలమున ప్రకటింపలేకపోతిమని మనవిచేయుచున్నాము

యింతలోదైవానుగ్రహమువలన బర్మాలోకొందరి ఉదార భావులైనఆంధ్రుల ధనసహాయమున యీప్రస్తుత నవయుగమున ముద్రింపనవకాశపడినది అందుకు సహాయపడిన ఆధ్రసోదరులకు మామనః పూర్వకవందనము లర్పించుచున్నాము. మఱియుమాకీకృతి నర్పించిన కృతికర్తగార్కిగూడా వందన శతంబు లవెల్లడించుచున్నాము కొలదిప్రతులుమాత్రమే ప్రకటించితిమి గావున ప్రతినిమ్న జాత్యాభిమానియు, ఆదిమాంధ్రఉపాధ్యాయులు, విద్యార్థులుయెల్లరు యీఉద్యమమునకు చేయూత నొంసగుటకుప్రార్థితులు.

యిట్లు
ప్రకాశకులు.

శ్రీ హరిజనాశ్రమము, పొన్నమండ.

(స్థాపకులు:- శ్రీ॥ శ్రీ॥ ఉండ్రుతాతయ్యగారు 1927)

ఆశ్రమ ముఖ్యోద్దేశములు:—

1 ఆశ్రమమున కర్మాలయమొకటిస్థాపించి, అచట బీదబాలురకు చేతిపనులనునేర్పుట.

2 ప్రతివేసవిసెలవులలోను విద్యార్థులను రావించినిమ్నజాత్యాభివృద్ధికనువగు ప్రచారములను జేయించుట.

3 నిమ్నజాత్యాభివృద్ధికనువగు ఒకవార్తాపత్రికను ప్రకటించుట.

పైనబేర్కొనిన ఆశయములేగాక ఆధ్యాత్మిక జ్ఞానప్రబోధము సలుపుటకు ఒకభజనసమాజమున్నూ, విద్యాభివృద్ధికనువగు గ్రంథములతో ఒకఉచితగ్రంథాలయమున్నూ, ఆశ్రమమునగలవు. మఱియు నిమ్నజాతీయ సేవాసంఘమునకు ప్రధానకార్యస్థానమునవార్తాపత్రికను ప్రకటించుటకు నొకముద్రాలయమును స్వయముగా కొనదలచియున్నాము. యిట్టియుత్కృష్టకార్యమునకుబర్మాలో ఆంధ్రనాయకులైన శ్రీయుత దొమ్మేటి వెంకటస్వామిగారు వలయుధనసహాయము చేసెదమని వాగ్దానముచేసియున్నారు. గావున నిమ్నజాతిశ్రేయోభిలాషులందరు చేయూతనొసగెదరనినమ్ముచున్నాము

మాకార్యనిర్వాహక వర్గమునకు ముఖ్యవిధులు:—

ఈఆశ్రమము కేవలము నిమ్న జాతులను పునఃరుద్ధరించుటకై స్థాపింపఁబడినది గానయిట్టియుత్కృష్టకార్యము చేయదలచినవారు వారిజీవితములనే దీనికర్పించవలసియున్నారు అందుచే యీకార్యాలయమున పనిచేయువారలకు అనవసరజీతములుండవు గాని భుక్తికి సరిపోవుభత్యములు మాత్రముండును

షరా:— దురలవాట్లు గలవారికిందు స్థానములేదు.

337

Harijana Ashram Series No.

REVOLT of SIX CRORES

BY

SRIJIT

B. Suryanarayanamurty B. A.

But if these
As I am sure they do, bear fire enough
To kindle cowards and to steel with valour
The melting spirits of women, then, countrymen,
What need we only spur but our own cause,
To prick us to redress?

William Shakespeare.

FIRST EDITION 1000 COPIES.

Publishers

SRI HARIJANA ASHRAM,
PONNAMANDA, E. GODAVARI.

Sri Radhakrishna Press, Razole.
1933

[*All Rights Reserved.*]

Price Rs. 0-8-0

... OF THE ...
14 JAN 19..

337/1-33

కృతిసమర్పణ.

ఓం

నిస్తుల

జాతీయ సేవా

దీక్షాపరులును. నిశ్చల భక్తితత్పరులును, నిఖిలజన
సన్మానిత దానకర్ణులును, హరిజనాశ్రమ సంస్థాప
కులును, కీ॥ శే॥ మహాభక్త శ్రీ ఉంద్రమ
తాతయ్యగారికి భక్తిపూర్వకముగా
దీనినంకితముగా నొసర్చుచున్నాడను.

శాంతిః శాంతిః

శాంతిః.

గ్రంథకర్త.

తొలి పలుకు.

ప్రపంచకము మహా చిత్ర విచిత్రములతో కూడుకొని యున్నవి. నిమిష నిమిషమునకు లోకమునందనేక వింతలుపుట్టుచున్నది. ముఖ్యముగ భారత దేశము ఘడియ ఘడియకు విచిత్ర తీవ్రరూపములను దాల్చుచున్నది. ఈచిన్ని పుస్తకము పూర్వపుయుగములందు వ్రాయబడినది. అది మహాత్ముని ప్రాయోపవేశమునకుముందు ఇపుడిది అత్యద్భుతముగు నవీనయుగమునందు ముద్రింపబడుచున్నది. ఇది మహాత్ముని ప్రాయోపవేశమునకును తరువాత పుస్తకమువ్రాయబడిన కాలమునకును ముద్రింపబడు కాలమునకును శతయుగములు జరిగినంత వత్యాసము గలదు.

డాక్టరు అంబేద్కరుగారు చెప్పినట్లు సాధారణముగ సంస్కర్తలు సంస్కరింపబడువారికంటె తనుకెక్కువ యనుభవము గలదని తలచుట సహజము అది ఉత్కృష్టమైనపారసాటు ఈకవిగారు వెతలనొందు ఆజాతికిచెందినవారు. నిమ్నజాతులయొక్క కష్టములువీరికి స్వయంబానుభవములు. వారిహృదయాంతరంగమందునిత్యము ప్రజ్వరించుచుండెడిబడభాగ్ని ఈపద్యములరీతిగ వెలువడినది. అంతులేని ఈమహా విశ్వమునందు ఈభూగోళముయొక రేణువుకంటె తక్కువైనది అట్టి ఈనిర్భాగ్యపు గోళమునందు మానవుడొక దౌర్భాగ్యపుజీవి విశ్వజీవకోటికళ్యాణమునకు పాటుపడవలసిన మానవుడు అల్పముగు విశ్వమానవసోదర భావమునకు తోడ్పడుట బ్రహ్మాండమైన మదరిపోవు

చున్నది. బుద్ధ్యభిప్రాయమగు ఈజీవయాత్రయందు రక్తమూత్రమాంసము మొదలగు హేయములకునికిపట్టయిన ఈశరీలుసంచికి ఎక్కువ తక్కువలు కల్పించిమానవుడు సంకుచిత దృష్టిగలవాడై అధఃపతనమున బడిపోవుచున్నాడు. పండితులని పిలువబడెడివారుకూడ ఇంకను అస్పృస్యతకొరకై శాస్త్రసూత్రములకై నిత్యము ప్రాకులాడుచుండుట విషాదకరమే శాస్త్రములన్నిటికిని మహాశాస్త్రమైన ప్రకృతియె పరమశాస్త్రమని పండితులు గ్రహించుకాలమరుదెంచుగాక! శాస్త్రములు మానవులకొరకు సృష్టింపబడినా? లేకమానవులు కేవలము శాస్త్రముల కొరకు సృష్టింపబడిరా? శాస్త్రములు మానవనిర్మితములు, మానవులు దైవనిర్మితములు, అల్పజ్ఞానులగు మానవులచేత నిర్మింపబడిన శాస్త్రములచే అపారజ్ఞానియైన భగవదనిర్మితములగు కోట్లకొలది మానవులను నిర్బంధించి హింసించుట ఎంతఘోరమో యూహించుటె దుర్ఘటముగానున్నపుడు వ్రాయనేరంతరము? కల్పింపబడిన కృత్రిమశాస్త్రములకు కోట్లకొలది మానవులను బలియిచ్చుట న్యాయమా? అసలు మానవమండలిని చీల్చిచెండాడెడు గ్రంధములు నీతిశాస్త్రములెట్లగును? శాస్త్రములపేరిట మానవులను నాశము చేయుట భారతజాతికి ఇంకతగదు.

అనేక యుగములనుండి వర్ణింపనలవిగాని బాధలుపడుచు ఇంకను హిందూమతమునందె నిమ్నజాతులు నిలిచియుండుట వారియొక్క ఓర్పును సహనమును వెల్లడియగుచున్నవి. అన్ని విధముల అన్యమతస్తులవలె తమ్ము వెలివేసి హింసించుచున్నను

నిమ్నజాతులు సర్వదాహిందూమతమునందేనిలిచి యున్నందుకు ఉన్నతజాతులెంతయు వారికి కృతజ్ఞులై యుండవలయును.

ఇదిరొయొక విచిత్రయుగము ప్రతిజాతికి సహజముగు స్వాతంత్ర్యము మొందు. ఏజాతికైనను యేవిషయమునందైన విసువు గలిగినయెడల విషయాగ్నిపుట్టి విప్లవముబయలుదేరి ప్రస్థితులు విషమించి పోవుచున్నవి. ప్రపంచమునందే మూలజూచిన ప్రతిదమమున విన్నపములు బయలుదేరుచున్నవి అవివినిపించుకొనని యెడల విప్లవములు బయలుదేరుచున్నవి ఏదేశమందు జూచిన నువిలాపములు, విన్నపములు, విప్లవములే వినబడు చున్నవి. భారతదేశమునందు వేరుచేయబడిన అంత్యవర్ణజులు విలాపించిన దినములు గతించినవి ప్రస్తుతము విన్నపములు వినబడుచున్నవి అవివినిపించుకొనని యెడల విప్లవములు తటస్థించుట తథ్యముమానవజాతియొక్క ఓర్పును మిక్కిలిగ పరీక్షింపకుము [Do not try too much on the patience of mankind) అనెడి ప్రతీతియొకటికలదు. సహనముపోల్పోయిన మానవుని హృదయమునుండి విషయాగ్నిమాత్రమే చెలరేగును. ప్రతిపక్షులు దానికి గురుకావలసినదె.

ప్రపంచమునందు ఏజాతియుచేయని మహాతప్పు భారతజాతిచేసినది. అట్టితప్పు కోట్లకొలది మానవులను మృగములనుగామార్చుటయె మహాత్ముని ప్రాయోపవేశముజరిగినది. దేశనాయకులందరు నిద్రావస్థనుండి మేల్కొనుట శుభదాయకము. ఏమూలజూచినను అస్పృస్యతానివారణ సభలే జరుగుచున్నవి.

ఎక్కడనున్నను దేవాలయప్రవేశములె వినబడుచున్నవి. పత్రికా పఠకులకు మాత్రము అస్పృస్యత నివారణకై దేశమంతయు గగ్గోలుపెట్టుచున్నట్లు కానవగును. ఇతితాత్కాలిక చలిజ్వరపు ఆవేశముమాత్రము కాకుండుగాక!

విన్నపములు విప్లవరూపములు దాల్చకుండుగాక!
భారతజాతి నిష్కళంకమై వెలయుగాక!
గ్రంధకర్తగారి యుద్దేశ్యములు నెరవేరుగాక.

యిట్లు,

ఉండుర్తి సుబ్బారావు.

నిమ్న సేవా సంఘము.

స్థాపితము, 1331

సంఘాశయములు,

1 ప్రతివేశవిశెలవులలోను నిమ్నజాత్యాభిలాషిగలవిద్యార్థులను కార్యాలయమునకురప్పించి, అచ్చటనుండినిమ్నజాతిపేటలకు తిరుగుచుమద్యపానాదినిషావస్తువులను నిషేదింపజేయుచూ విద్య,మత,సాంఘిక మొదలగు విషయములను ప్రబోధించుచూ, నిమ్నజులకు సేవజేయ కుతూహలురైన జాతీయసేవకులను, సేవికులను చేర్చుకొనుచూ, నిమ్నజాతికి ప్రస్తుతము కావలసిన సహజ జన్మహక్కులకై పోరాడవలసిన అవసరము గూర్చిప్రోత్సహించుచూ. ఆంధ్రరాష్ట్రమంతయు ప్రచారము సలుపుట.

2 పైవిధమున ప్రచారముచేసిన విద్యార్థులను ప్రోత్సహించుటకై, సదరు విద్యార్థులలో యెవరెవరు ఎక్కువగా సంఘసంస్కరణచేతురో, వారి వారి సంఘ సంస్కరణపత్రములను జూచి, వారికితగిన బహుమతులిచ్చుటకుగాను ఒక పోటీపరీక్షను నెలకొల్పుట.

3 నిమ్నజాతికి యెచ్చటనైను ఆంధ్రలోకములో కలుగుకష్ట నష్టములను శాంతయుతముగా నిర్వర్తింప జేసి, జాతీయులకుగలగౌరవము నెలకొల్పుటకు ప్రయత్నించుట.

4 ప్రతి జల్లా, తాలూకా గ్రామములలోను యీసంఘమునకు ఉపసంఘములనుస్థాపించి నిమ్నజాత్యాభివృద్ధికి పాల్గొనుట.

పైనాల్గునున్నా సంఘముయొక్క ముఖ్యోద్దేశములైయున్నవి ఇవియేగాక వీనిని అనుసరించియున్న జాత్యాభివృద్ధికిఅవసరమని తోచిన పనులన్నియు చేయుటకు యీసంఘము సిద్ధముగాయున్నది. గావున ప్రతీనిమ్నజుడున్నూ, సంఘసభ్యులుగాచేరి మీ మీ శక్త్యానుసారముగా జాతీయసేవ జేయప్రార్థితులు.
మఱియు నిమ్నజాత్యాభివృద్ధిగోరు ప్రతివ్యక్తియు యీసంఘమునకు ధర్మకర్తలుగా చేరితగిన చేయూతనొసంగి, జాత్యభ్యుదయమునకుపాల్గొని, మమ్ము కార్యశూరులజేసి, మాఆశయములు త్వరలోఫలింప జేయవేడుచున్నాము.
ఇట్టిసహాయమున విశ్వసోదరభావము వర్ధిల్లిఅస్పృశ్యతాపిశాచము నంటగలుగుగాక!

ఓం తత్సత్ త్సత్.

ఇట్లు
తమ విధేయులు,
రాపాక వెంకటరెడ్డి
జొన్నల లాజరస్
ఉండ్ర చిన వెంకటరెడ్డి
ఉండ్ర సుబ్బారావు
నేరేడుమిల్లి జగన్నాథం

నిమ్నజాతీయసేవా సంఘ
కార్యస్థానం, హరిజనా
శ్రమం, పొన్నమండ
1. 12. 1932.

ప్రార్థన.

ఉ॥ (శ్రీ) విలసిల్లలోకముల। చిత్రవిచిత్రముగా సృజించి నీ
వేవిధినేప్రదేశముల। నెప్పుడదేల చరించుచుందువో
భావనసేయ లేనిగతి। భాసిలిప్రేమమయుండవై సదా
జీవులబ్రోచుచుందునిను। చింతసజేసెద దీనరక్షకా॥

చం॥ మనుజులకే శుభంబిలను। మానుగగల్గుట కేవకారణం
బనుచువచింతురార్యులు వి। భాసితపూత మనీషులాట పా
వనమగు నాకవిత్వము భ। వద్విమలోరు కృపోదితంబుగా
మనమున నెంచినీకిది స। మర్పణజేతును దీనరక్షకా॥

చం॥ తనయుడనేను నీకునగు। దంచుదలంచి ప్రపంచమందునే
ననుపమ సంతసాయతమ। నంబున లాతిజనంబుచేరబో
ననుదరిజేర నీయకన। నారతముంగను హేయమృత్కులన్
గనెదరిదేల వారివలె। నన్నునుగాంచవో దీనరక్షకా॥

చం॥ ఘనదరివవస్తుసంచయము। గణ్యమృగప్రకరంబువెండియున్
దినకరచంద్రతారకలు। దివ్యమహీజశేకుంత సంతతుల్
కనుగవకింపు నింపుగతి। కల్పనజేసి మహోజ్వలంబుగా
ననయము గాచువాడనట। నన్నిటుబ్రోచెదో! దీనరక్షకా॥

ఉ॥ కూలియె నాలోజేసికొని। కుక్షికొకించుక కూడుగల్గుచో
చాలునటంచు నెంచి యగ। బాటులెయైన పరోపకారమే
మేలగుధర్మమంచెఱిగి। మేదినినట్లు చరించువారలా
మాలలుబొందుగష్టముల। మాన్పదలంపవె దీనరక్షకా॥

ఉ॥ మాలలనేల నేలగను। మాలపుజీవులగా సృజించితో
కాలసతీమనోహర। యగణ్యగుణాంబుజదామధార! యు
ల్లోలని కారపీచికల। లోబడితావును తెన్నుగానకే
లీలనశింపజేసెదవు। లీలయెనీకిది? దీనరక్షకా॥

ఉ॥ కుక్కను నాగుబాముసల। క్రోతిని గ్రిద్దను పందిదూడలన్
పెక్కులవేటికెల్ల మృగ। వృక్షశిలావళి నెల్లవేళలన్
నెక్కుడుభక్తి గొల్చుస్థవ। నీయగుణోన్నతు లేమిపాపమో
మక్కువతోడ నెన్నఘను। మాలలజూడరు దీనరక్షకా॥

ఉ॥ పుట్టిననాట గోలెనిను। పూజలదన్పినదన్పకున్ననీ
చట్టముబుద్ధిలేమిపలు। సారులుమీరిన ఘోరపాపినై
బిట్టుగనిన్నుదిట్టినను। బీతిమెయిన్ సతమీవిదేలన
న్నెట్టివిపత్తులంబడగ। నీయకబ్రోచెదు దీనరక్షకా!

దేశమాత

సీ॥ కాళిదాసాది స। త్కవితల్లజులకెల్ల
తల్లియై బరగెనే। ధన్యచరిత
రామకృష్ణాది ప। రమహంసలకునెల్ల
నంబయై యొప్పెనే। యఘవిహీన
సన్నుతాశోకాది। చక్రివర్తులకెల్ల
మాతయైవరలెనే। పూతసుగుణ
చణకసుతాదిరా। జ్యాంగవేత్తలకెల్ల
జననియైజెలగెనే। సాధ్వితిలక
గీ॥ ఇట్టిపృథుగుణమణిగణో। పేతపూత
సంపదప్రకర సంఘాత। సత్యదూత

ప్రీణితసంయమి వాత్రిత్రీ। భరతమాత
పీతయసృపిస్య తాఘయై। వెలయుగాత!
సీ॥ సరభసంబున సర్వ। స్వముధారబోసిన
కర్ణదధీచాది। ఘనులకెల్ల
చలిచీమలనుగూడ। సాకగాబోధన
ల్పిన బుద్ధవీరాది। ఘనులకెల్ల
వేదాంతవిజ్ఞాన। విదులోకబీరువే
మనయోగి సద్మశాది। ఘనులకెల్ల
నఖిలమానవ సమా। నత్యాభిలాషులౌ
గాంధీరవీంద్రాది। ఘనులకెల్ల
పుట్టినిల్లయి, సద్గుణం। బులకుముఖ్య
స్థానమైరత్నగర్భయై। జగతివినుత
సద్యశశ్చంద్రికాకాంతి। సంవృతమయి
తేజరిల్లిన భారత। దేశమంటు
దోషరాక్షసివేబార। దోలుగాత!

ఉ॥ అగ్రిజులార! సన్నుత స। మగ్రసుధీయుతులార! మీరనూ
నాగ్రహయుక్తచిత్తులయి। న్యాయమునెంచకభోజ నాదిసా
మగ్రినొసంగి మిమ్మనత। మారయుమమ్ముల బాధపెట్టనే
నేగ్రహియింపరేబుధవి। నిందితకార్యమిదంచు నెమ్మదిన్॥

ఉ॥ ఎండకువానకుంజలికి। నెండియు, నాని, వణంకియున్ సదా
మెండుగమీకుసమ్మతము। మీరగధారుని పాడిపంటలన్
దండిగగూర్చుమమ్ములను। ధర్మమెకో బహుళార్తిగుందుచు
న్నుండగజేయుటిట్టిదశ। నుందలపోయరే! మీకుగల్గుటన్॥

సీ॥ కనదురుబలయుత। గాత్రసంస్పర్శచే
దేహమందుండెడి। తేజమడగు
సహజమనోజ్ఞను। శ్యామలాకృతివిలో
కనమునవిజరూప। కాంతులడగు
సద్గుణమణిగణ। సంశోభితులదెల్ప
జగతినిజగుణప్ర। శంసయడగు
అమితధైర్యస్థైర్య। సంయుతులనుమది
దలచిన నిజస్వల్ప। ధైర్యమడగు
గీ॥ నంచుమదినెంచి స్వార్థంబు। నందుమునిగి
నంటగా, చూడ, చెప్పగా, నాత్మదలుప
రానికులజులమంచుమీ। రక్కటాప్ర
చారమొనరింతురేయగ్ర। జన్ములార!
మ॥ చదువన్ వ్రాయగమంచిచెడ్డలెఱుగన్।సర్వేశుగొల్వన్ సుఖా
స్పదసత్పరీతుల జీవనంబుగడుపన్। సద్బోధగావించుమా
దుదురావస్థను మాన్పసాయపడకన్। దుశ్చింతవాలాయము
న్నెదమాకెగ్గుదలంతురాగతములన్। వీక్షింపకొక్కింతయున్
ఉ॥ ఇమ్ములమీగృహమ్ములసమీపమునన్ వసియించువారలన్
మమ్ములమీసహోదరుల। మాటికినిట్టినికారవారిధిన్
యిమ్మెయిముంచిమీరితర। దేశనివాసుల కట్టులాంగ్లరా
జ్యమ్మునగల్గునిక్కటుల। చాటగలారు? మదిన్ దలంపుడీ!
మ॥ కలకాలంబిటులుండలేము; వినుడిం। కస్పృశ్యతాబాడబా
నలజ్వాలావళిభూదిగంతములకున్। వ్యాపించిహిందూమహా
బ్ధులనింకింపకపోదుగానవెస హిం। దూసంఘమున్ గావగా
నిలనస్పృశ్యతబాపి పంచమజనా। నీకంబునోదార్చరే॥

ఉ॥ మాలదు మాలడేయగుట। మానియతం డెటులగ్రజన్ముతో
జోలగలండి నీ! జరుగ। బోదిటులంచువచింపనేల? ధం
డాలురుమీకు పెద్దలగు। టన్ దలపోయరె గొప్పవారమం
చేలప్రగల్భముల్; గుణము। లేసుడిగొప్పకు కారణాలిలన్॥
సీ॥ చూపుమేరకుపైగ। వ్యాపించియున్నట్టి
క్షేత్రాధిపత్యంబు। జిక్కెననుచు
నాకాశమండల। మంటెడు మందిరం
బులవాస యోగ్యంబు। గలిగెననుచు
నవనాగరికత సం। భవభూరి సౌకర్య
ములనందు భాగ్యంబు। గలిగెననుచు
కరసంజ్ఞతోలాతి। నరులద్రిప్పగజాలు
ఘనతరాధిక్యత। గలిగెననుచు
గీ॥ నవనియందున తాత్కాలికా। నందసౌఖ్య
మొసగిపరవశులనుజేసి। మోసపుచ్చు
సిరికిపుస్తెనుగట్టిన। వరులమనుచు
దలచు గర్వించుచుండిన। గలదుముప్పు.
ఉ॥ మేకల మందవోలెమును। మీరసనానిన చానుసారమే
మూకలగట్టిసాగితిమి। ముందలిచూపదిలేక; నిప్పుడో
మాకునుమీకుగల్గిన స। సమర్థతగల్గుకెటింగి సూన్యతో
దేశికముమీఱ మీరలోన। రించెదు చెట్టనెదర్చుకుందుమే?
సీ॥ అలరోముసామ్రాజ్య। కాలంబునందు బా
నిసలయుద్ధంబొండు। పొసగుటకును
అలఫ్రాన్సుదేశంబు। నందుభయంకరం
బగువిప్లవంబొండు। ప్రబలుటకును